ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊర్కొండ, ఫిబ్రవరి 3 : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ప్రధాన కూడలిలో సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు. ఆంజనేయస్వామిని దర్శించుకొని కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు జిల్లా నాయకులు రాష్ట్రనాయకులు భారీఎత్తున హాజరయ్యారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించే రక్తదాన శిబిరానికి బయలుదేరి వెళ్లారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

ఏవోతో మాట్లాడుతున్న లబ్ధిదారులు

చారకొండ, ఫిబ్రవరి 3 : కేసీఆర్ ప్రభుత్వ హయంలో దళితుల అభ్యున్నతికి మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో రెండోవిడుత లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌కు కలిసి లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్, రమేశ్, నాగార్జున మాట్లాడుతూ.. దళితబంధు పథకంలో నిధులు మంజూరై ఉన్నాయని వాటిని లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే మంజూరైన రూ.10లక్షలు విడుదల చేసి దళితులను ఆదుకోవాలని కోరారు. నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాకేశ్, గిరి, గణేశ్, మల్లేశ్, యాదగిరి, కవిత పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

దోమలపెంట, ఫిబ్రవరి 3 : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు. దోమలపెంటలో మొత్తం 890 ఎకరాల భూమి నీటిపారుదలశాఖ ఆధీనంలో ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గ్రామానికి 890 ఎకరాలు, సున్నిపెంటకు 1468 ఎకరాలు 1964లో నీటిపారుదాల శాఖ వారికి ప్రభుత్వం కేటాయించిందన్నారు. సున్నిపెంటకు కేటాయిచిన భూమిలో వివిధ విభాగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీను 26ఎకరాల నుకేటాయిచారన్నారు. దోమలపెంట లో మాత్రం పేదలకు ఎటువంటి భూములు కేటాయిచలేదన్నారు. ప్రభుత్వం అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఆ మేరకు సర్వే చేసి ఉన్నారన్నారు. రెండో పవర్ హౌస్ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన 8నుంచి 10 ఎకరాల స్థలంఉన్న పీఈఎస్ కంపెనీ షెడ్డు జెన్కో పరిధిలో స్థలం ప్రస్తుతం నిరూపయోగంగా ఉన్నదన్నారు. ఎమ్మెల్యే స్పందించి షెడ్డును తొలగించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇబ్రహీం, జంగయ్య, సిద్ధార్థ, కోటయ్య పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

మిర్చి పంట పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, ఫిబ్రవరి 3 : ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణోజీ అన్నారు. సోమవారం మండలంలోని వసంతా పూల్ గ్రామంలో శ్రీశైలం, గురుభగవాన్‌రెడ్డిలు రైతుల మిర్చి పొలాలను పరిశీలించారు. ఎకరాకు రూ.2లక్షల వరకు పెట్టుబడి పెడితే నాలుగు ఐదు క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, మార్కెట్‌లో మిర్చి ధర కూడా తక్కువగా ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎల్లమ్మ, పార్వతమ్మ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, నా క్లయింట్ అయిన కావలి రాములు తండ్రి కీ॥శే॥ కావలి ఉషన్న, నివాసము: సిర్సవాడ గ్రామం, తాడూర్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా. ఇతను Suit for Declaration of Legal hair కేసును ప్రత్యర్థులైన (1) తహశీల్దార్ తాడూర్ (2) To whoms so ever concern పైన ఈ క్రింద షెడ్యూల్డు ప్రకారంగా సర్వే నెం.273/1, విస్తీర్ణం ఎ.1-01గుం.లు సిర్సవాడ గ్రామ శివారు, తాడూర్ మండలం. దీని హద్దులు తూర్పు : BT రోడ్డు నాగర్‌కర్నూల్ నుండి జడ్చర్ల, పడమర : Land of పెద్దింటి ఊషన్న, ఉత్తరం : Land of కావలి పుల్లయ్య దక్షిణం: Land of చాకలి వెంకటయ్య హద్దులు గల ఈ భూమి నాగర్‌కర్నూల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S.No.193/2024 నెంబరు గల కేసు నడుస్తున్నది. దీనిపై ఎవరికైన అభ్యంతరం ఉన్నచో ఈ రోజు నుండి 15 రోజుల లోపల కోర్టులో సంప్రదించగలరు.

V. SHANTHAIAH, Advocate
Nagarkurnool. Cell:9676501906.

యువజన సంఘం మండలాధ్యక్షుడిగా గణేశ్

వంగూరు, ఫిబ్రవరి 3 : అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడిగా కొనింటి గణేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవీందర్, ఉపాధ్యక్షుడిగా సాయిబాబు, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా అశోక్, సహాయ కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా శివకుమార్, భూషణ్, గౌరవ అధ్యక్షుడిగా కృష్ణ, శివకుమార్, రమేశ్, మల్లేశ్, పరమేశ్, సైదులుతో పాటు ముఖ్య సలహాదారులుగా శివరాములు, రామస్వామి, బుచ్చిరాములు, కోటయ్య, రమేశ్, పరమేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **SYED ARSHADUDDIN** S/o **SYED GHOUSUDDIN**, R/o H.No. 5-7-85, Old Palamoor, Near Dist., Jail Mahabubnagar Town & Dist., my old name is **SYED ARSHAD DIN** S/o, **SYED GOWSUDDIN**. I, have Changed my name as **SYED ARSHADUDDIN** S/o **SYED GHOUSUDDIN.**

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆహార భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి

- *అధికారుల సమీక్షలో కలెక్టర్ సంతోష్*

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3: జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆహార భద్రత, అవగాహనకు సంబంధించిన నియమ నిబంధనను, ఆహారభద్రత చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, వ్యాపారాలు చేసే వ్యక్తులు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో, గురుకులాల్లో, హాస్టళ్ళలో నాణ్యమైన భోజనాన్ని చేసి, ఆహార నాణ్యతను పరీక్షించాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. కల్తీ ఆహారం పదార్థాలు ఉపయోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించడానికి సరైన ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్లలో విక్రయించే ఆహార పదార్థాలు సరైన ఆహార భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలి :

జిల్లాలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు, తాసీల్దార్లు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. అధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, రోడ్లు, నీటి పారుదల, విద్యుత్, ఆరోగ్యం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ పనులు వంటి విభాగాల్లో పనులు వేగం పెంచాలన్నారు. నూతనంగా నిర్మించిన పాలసీత తీకరణ కేంద్రంలోకి సామాగ్రిని త్వరగా తరలించాలని సూచించారు.

దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోండి

ప్రజావాణికి ప్రజలనుంచి వస్తున్న సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంతో కలిసి వచ్చిన 40 దరఖాస్తులు, వినతులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. సమస్యలపై సానుకూలంగా స్పందించి పూర్తి వివరాలను తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టరేట్‌కు రావడం ద్వారా తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే ఉద్దేశంతో వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీలైనంత వరకు సమస్యలను సంబంధించిన పరిష్కారాలు అప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు తమ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశానికి గడువుపెంపు

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 3 : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులకు ఫిబ్రవరి 6 వరకు గడువు పెంచారని ఎస్సీ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. గతంలో ఫిబ్రవరి 1వ తేదీవరకు గడువు ఉండగా వరుస సెలవులు రావడంతో 6వ తేదీవరకు పెంచారన్నారు. గురుకులాల్లో విద్యార్థులు 5వతరగతి నుంచి 9వతరగతి వరకు అభ్యసించడానికి విద్యార్థి ఆధార్‌కార్డుతో పాటు బోనఫైడ్, కులం, ఆదాయం సర్టిఫికెట్ ఫోటో, ఫోన్‌నెంబర్‌తో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సేవాభావంతో ఉండాలి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 3 : ప్రతిఉద్యోగి విధి నిర్వహణలో సేవా భావం కల్గి ఉండాలని సబ్‌పోస్ట్ మాస్టర్‌లు మురళి, రవిలు అన్నారు. సోమవారం మండలంలోని పెద్దకార్పాములలో బీపీఎం నిరజన్ పదవీ విరమణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బీపీఎంలు మల్లేశ్, లిఖిత, శామిన్, మహేశ్, రాకేశ్ ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 3 : మండలంలోని మాన్యనాయక్ తండాలో సోమవారం గడ్డివాము దగ్ధమైంది. స్థానికుల వివరాల మేరకు తండాకు చెందిన రామ చంద్రుడికి చెందిన గడ్డివాము దగ్గర పక్కపొలం వారు చెత్తను అంటించడంతో గాలికి నిప్పులు వచ్చి వాముపై పడటంతో దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు విఫలయత్నం చేశారు. కాలిపోయిన గడ్డి విలువ రూ.20 వేలు ఉంటుందన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 3 : మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి సీబీఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ అనురాధ అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు అందించి మాట్లాడారు.

ఓటరుసవరణను సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, ఫిబ్రవరి 3 : ఓటరు జాబితా సవరణ చేసుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఈవో చంద్రశేఖర్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరు జాబితాలో తప్పు, ఒప్పులుంటే సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఓ వార్డు నుంచి మరో వార్డులో పేర్లు ఉంటే మార్చుకునే వీలుందన్నారు. ఓటరు జాబితాలో ఏమైన తప్పులుంటే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

యువత క్రీడల్లో రాణించాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 3 : యువత క్రీడల్లో రాణించాలని వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ పుష్పావతి అన్నారు. సోమవారం మండలంలోని పాలెం గ్రామ వ్యవసాయ కళాశాలలో స్వామి వివేకానంద సేవాసంఘం, మైభారత్ జిల్లా యువజన క్రీడాసర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, పరుగుపందెం పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్, లక్ష్మీనరసింహ, అజయ్, శివకుమార్, సత్యనారాయణ, బాల్‌రాజు తదితరులు ఉన్నారు.

డ్రమ్‌సీడర్‌పై రైతులకు అవగాహన

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 3 : మండలంలోని తాళ్లనర్సింహాపురం గ్రామంలో సోమవారం వరిసాగులో రైతులకు డ్రమ్‌సీడర్ సాంకేతికపై వ్యవసాయ అధికారి చిన్నఉసేన్‌యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. వరిసాగులో డ్రమ్‌సీడర్ వలన రైతులకు వరి నాటే ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు శిరీషా, మౌనిక, సూర్యతేజ, రైతులు ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు.. ఇద్దరిపై కేసునమోదు

లింగాల, ఫిబ్రవరి 3 : మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో సోమవారం సారాబట్టీపై దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్‌శాఖ ఎస్సై జనార్దన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని గ్రామానికి చెందిన మూడావత్ బుజ్జి, నారమ్మలపై కేసునమోదు చేసిట్లు తెలిపారు. కార్యక్రమంలో తెల్కపల్లి, నాగర్‌కర్నూల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడు మృతి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3: విద్యుదాఘాతంతో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఉయ్యాలవాడకు చెందిన కొండపల్లి ఎల్లయ్య(60) వృద్ధుడు అద్దెఇంటి ఆవరణలో విద్యుత్ తీగలకు బల్బును సరిచేస్తున్న క్రమంలో షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈసంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

కబడ్డీ జిల్లా కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 3 : కబడ్డీ జిల్లా సెక్రటరీ యాదయ్యగౌడ్‌ను సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. జనవరి 5న కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్‌లో జిల్లా స్థాయి కబడ్డీ సీనియర్ సెలక్షన్ నిర్వహించిన ఆరోజు సెలక్ట్ అయిన జట్టు క్రీడాకారులకు జనవరి 9 నుంచి ఫిబ్రవరి 1 వరకు క్యాంపు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు జరుగుతున్నాయని, జిల్లాటీం కూడా వెళ్లాల్సి ఉండగా సెలక్షన్‌కు రానివారిని క్యాంపునకు రానివారిని టీంలో తీసుకొని ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి క్రీడాకారులకు న్యాయం చేయాలని వారు కోరారు.

కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బడ్జెట్

కోడేరులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వంగూరు, ఫిబ్రవరి 3 : కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ వుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు విమర్శించారు. కేంద్రబడ్జెట్‌కు నిరసనగా మండల కేంద్రంలోని బ్యాంక్ చౌరస్తాలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా పేదలను కొట్టి కార్పొరేట్ పెద్దలకు పంచినట్లుగా వుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ తరపున ఇద్దరు మంత్రులు, 8మంది ఎంపీలు వుండి ఏమి సాధించలేక పోయారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాలస్వామి, సీఐటీయూ మండల కార్యదర్శి శివరాములుతో పాటు రమేశ్, శివ, మహేశ్, నిరంజన్, బాలయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పేదలకు వ్యతిరేకంగా...

కోడేరు, ఫిబ్రవరి 3 : బడ్జెట్ గ్రామీణ పేదలకు వ్యతిరేకమైనదని మండల సీపీఎం కార్యదర్శి నరసింహా ఆరోపించారు. సోమవారం బస్టాండ్‌కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా ఉందన్నారు. ఉపాధిహామీకింద రూ. 2.50 లక్షల కోట్లు అవసరం కాగా కేవలం రూ.86వేలకోట్లు మాత్రమే కేటాయించి గ్రామీణ పేదలనుకు వ్యతిరేక వైఖ ప్రభుత్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో రవి, వెంకటయ్య, నరసింహా, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

'వేలగొంతులు..లక్షడప్పులు' పోస్టర్ ఆవిష్కరణ

కల్వకుర్తిలో డప్పులు వాయిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 3 : వర్గీకరణ కోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వేలగొంతులు-లక్ష డప్పుల పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చివరి దశకు చేరిందని, పార్టీలు పక్కన పెట్టి మాదిగలంతా ఏకమై సాధించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి దానం జగన్‌రాజ్, బీఆర్ఎస్ నేత వెంకటస్వామి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వెల్దండ, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్షడప్పులు వేలగొంతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి రాజు, నాయకులు జనార్దన్, యాదగిరి తదితరులు ఉన్నారు.

దోమలపెంటలో..

దోమలపెంట, ఫిబ్రవరి 3 : లక్షడప్పులు వేలగొంతులు కార్యక్రమానికి భారీగా తరలిరావాలని మాజీ ఎంపీటీసీ తిమ్మన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న మందకృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఎస్సీ కుటుంబ సభ్యులందరు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, దావిద్, సామ్మన్‌రాజు, శ్రీను పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, ఫిబ్రవరి 3 : ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ లక్షడప్పులు- వెయ్యిగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయన్న పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో డప్పులతో తాసీల్దార్ కార్యాలయం నుంచి పాలమూరు చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 3 : లక్ష డప్పులు వేల గొంతుల ఎమ్మార్పీస్ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, దళిత సమైక్య జిల్లా అధ్యక్షుడు కాశన్న, ఎమ్మార్పీస్ నాయకులు రాజ మౌళి చంద్రయ్యలు ఆవిష్కరించారు.కార్యక్రమంలో నరసింహా, విష్ణు, రాముడు తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 3 : మండలంలోని పెద్దకార్పాముల 2006-07 బ్యాచ్ పూర్వవిద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇటీవల మృతిచెందిన సహపాఠి కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించడంతో పాటు పాఠశాలకు మూడు సీసీ కెమెరాలను అందించారు. కార్యక్రమంలో మల్లేశ్, శ్రీను, జావిద్, నరేశ్ పాల్గొన్నారు.

దళిత రైతులపై కనికరం చూపాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 3 : దళిత రైతులపై కనికరం చూపాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ అన్నారు. సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న నిరుపేద దళిత రైతు తైపు చింత కురుమూర్తి, మంచాల శేఖర్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారికి నిరుపేద దళిత రైతులు తమ జీవనాధారమైన భూములు పోతున్నాయనే బాధతో ఆత్మహత్య యత్నానికి పాల్పడడం బాధకరమన్నారు. కాంగ్రెస్ చరిత్రను చేజేతులా పార్టీయే తుడుచుకుంటుందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, అసెంబ్లీ కమిటీ నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీ హర్ష, బాధిత రైతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఉప్పునుంతల, ఫిబ్రవరి 3 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, శారీరకంగా ధృడపడ తాలని వెల్టూర్ మాజీసర్పంచ్ లింగమయ్య యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు కూడా యువకులకు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రమేశ్, హర్షవర్ధన్‌రెడ్డి, బాలరాజు, రాంబాబు, నిరంజన్, సమ్మదు, శ్రీను, కృష్ణ, సయ్యద్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అంజ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎడ్మసత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 3 : కల్వకుర్తి మున్సిపాలిటీ కొత్త తండాకు చెందిన అంజ్యనాయక్ కుటుంబాన్ని సోమవారం మున్సిపల్ మాజీచైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. అంజ్య నాయక్ మరణించిన విషయం తెలుసుకున్న మాజీచైర్మన్ బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అంజ్య భౌతికకాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పీఏసీసీ